# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

## బులెటిన్ నెం. XXXV/12/2024

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 10.02.2024 (శనివారం) నుండి 14.02.2024 (బుధవారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 32 నుండి 37 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 18 నుండి 23 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం ఈరోజు 09.02.2024 1300 గంటల నుండి 10.02.2024 0830 గంటల వరకు వాతావరణం పొడిగా ఉండవచ్చును తరువాత రెండు రోజులు (10.02.2024 0830 గంటల నుండి 12.02.2024 0830 గంటల వరకు) అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి తరువాత రెండు రోజులు (12.02.2024 0830 గంటల నుండి 14.02.2024 0830 గంటల వరకు) వాతావరణం పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 30 నుండి 38 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 13 నుండి 25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- **ప్రధాన పంటలైన ప్రత్తి, మొక్కజొన్న, వేరుశనగ, పసుపు పంటల తరువాత బోరుబావుల క్రింద 4-5 నీటి తడులు ఇచ్చే అవకాశం ఉన్నచో పెసర లేదా మినుము పంటను ఫిబ్రవరి మాసంలో విత్తుటకు అనుకూలం.**

**వరి**

- సల్ఫైడ్ దుష్ప్రభావం గమనించిన వరి పంటలో మొక్క వేర్లకు తగినంత గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసివేయాలి. అదేవిధంగా పొలాన్ని సన్న నెర్రెలు వచ్చే వరకూ ఆరబెట్టి మళ్లీ నీరివ్వాలి.
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.6 గ్రా. ట్రైసైక్లాజోల్ లేదా 1.5 మి.లీ. ఐసోప్రోథైయోలేన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రస్తుత చలి వాతావరణ పరిస్థితులు వరి ప్రధాన పొలంలో జింక్ దాతువు లభ్యతను తగ్గించును. జింక్ లోప లక్షణాలు గమనించినచో జింక్ లోప నివారణకు 2 గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మొక్కజొన్నలో బాక్టీరియా కాండం కుళ్ళు తెగులు 45-60 రోజులలో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో ఆశించుటకు అనుకూలం. నివారణకు**
  - **సిఫార్సు చేసిన పొటాషియం ఎరువులను పైపాటుగా తప్పనిసరిగా అందించాలి.**
  - **పూత సమయంలో పంట బెట్టకు గురికాకుండా చూసుకోవాలి.**
  - **పొలంలో నీరు నిలవకుండా చూసుకోవాలి.**

- **35% క్లోరిన్ కలిగిన బ్లీచింగ్ పొడి ఎకరాకు 4 కిలోలు చొప్పున పంట పుష్పించే ముందు సాళ్ళలో వేసుకోవాలి.**
- **3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.**

- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు
  - 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
  - మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను .

## జొన్న

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు జొన్నలో గులాబి రంగు కాండం తొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు ఎకరానికి 4కిలోల కార్బోఫ్యురాన్ 3జి గుళికలను మొక్క సుడులలో వేయాలి.**

## పెసర మరియు మినుము

- **ప్రస్తుతం నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు పంటలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 1గ్రా. కార్బెండాజిమ్ లేదా 1గ్రా. థయోఫానేట్ మిథైల్ మందును లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.**

## శనగ

- పంట కాయ అభివృద్ధి దశలో ఉన్నది.
- భూమిలో తేమ తగ్గినప్పుడు లేదా బెట్ట పరిస్థితులలో పంట పూత మరియు కాయ దశలో రైజోక్టోనియా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో ఈ తెగులు గమనించడమైనది. నివారణకు, అవకాశం ఉన్న చోట తేలికపాటి తడి ఇవ్వవలెను.
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు శనగలో ఎండు తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్ల చుట్టూ పోయడంతో పాటు పైపాటుగా 13-0-45@5గ్రా. పోషకాలను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

## వేరుశనగ

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2 మి.లీ. హెక్సాకోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.**
- **వేరుశనగ పంటలో శనగపచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు,**
  - **5శాతం వేపగింజల కషాయాన్ని పురుగులు చిన్నదశలో ఉన్నప్పుడు పిచికారి చేయాలి.**
  - **ఎదిగిన లార్వా నివారించుటకు 2మి.లీ. క్వినాల్ ఫాస్ లేదా 0.5గ్రా. ఇమామెక్టిన్ బెంజోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

- **వేరుశనగలో టిక్కా ఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు, 2 గ్రా. క్లోరోథాలోనిల్ లేదా 1 మీ. లి. టేబుకోనజోల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.**

ప్రొద్దుతిరుగుడు

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రొద్దుతిరుగుడు పంటలో నెక్రోసిస్ తెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు వ్యాప్తి చెందకుండా తామర పురుగులను నివారించుకోవాలి.**
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రొద్దుతిరుగుడు పంటలో రసంపీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.6మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2మి.లీ. డైమిథోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

మిరప

- పంట పూత, కాయ ఏర్పడే దశ మరియు కాయ కోసే దశలో ఉన్నది.
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో మిడ్జ్ ఈగ ఆశించుటకు అనుకూలం. నివారణకు, ముందుజాగ్రత్తగా వేపనూనె 1500పిపియం @ 5మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.6 మి.లీ. కార్బోసల్ఫాన్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో కుకుంబర్ మొజాయిక్ వైరస్ తెగులు ఆశించుటకు అనుకూలం. ఈ తెగులు పేనుబంక ద్వారా వ్యాప్తి చెందుతుంది. నివారణకు వ్యాధి సోకినా మొక్కలను పీకి నాశనం చేయాలి. వ్యాధిని వ్యాప్తి చేసే పేనుబంక నివారణకు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 0.25మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.5గ్రా. అసిఫేట్ లేదా 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3గ్రా. థయోమితాక్సం లేదా 1.0గ్రా. డైఫెన్ థయోరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే వైరస్ తెగుళ్ళు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు.

టమాట

- టమాటలో సూది పురుగు గమనించడమైనది. నివారణకు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత పరిస్థితులలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండడం వలన తామర పురుగుల ఉధృతి పెరిగి టమాట స్పాటెడ్ విల్ట్ వైరస్ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి. తామరపురుగుల నివారణకు 2మి.లీ. డైమిథోయెట్ లేదా 2మి.లీ. మిథైల్ డెమటాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తీగజాతి కూరగాయలు

- తీగజాతి కూరగాయ పంటలకి పేడి వాతావరణం అనుకూలం కావున సొర, దోస, కాకర, బీర పంటలను ఫిబ్రవరి మాసంలో విత్తుటకు అనుకూలం.

## బత్తాయి మరియు నిమ్మ

- బత్తాయి మరియు నిమ్మలో చిన్న చిన్న పిందెలపై మంగు నల్లి ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 మి.లీ. స్పైరోమేసిఫెన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మామిడి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో 75 శాతం పిందె కట్టిన తోటల్లో తేలికపాటి మొదటి తడి ఇవ్వాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో తేనెమంచు పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు పూమొగ్గ దశలో 2 మి.లీ డైమిథోయేట్ లేదా 0.3 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.3 గ్రా. థయోమిథక్సిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి